

అనుమానాస్పదంగా మహిళ మృతి 5

ఆవుపై అడవి జంతువు దాడి



ఎస్ఎల్‌బీసీలో సహాయక చర్యలో పాల్గొన్న రెస్క్యూ బృందాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

- వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలంలోని అన్నారంలో చోటుచేసుకున్న ఘటన 5



4

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

» ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డి » ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



సలేశ్వరం లింగమయ్య దర్శనానికి వెళ్తున్న భక్తులు

లింగమయ్యా.. వెళ్లొస్తాం..

» భక్తజన సంద్రంగా సలేశ్వరం
» మూడు రోజుల్లో 3 లక్షల మందికి పైగా భక్తులు
» శివనామస్మరణతో నల్లమల
» భక్తులకు తప్పని ట్రాఫిక్ సమస్యలు
» బస్సులు నడపొద్దని ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు
» తిరుగు ప్రయాణానికి భక్తులకు తప్పని తిప్పలు 5

ప్రారంభానికే.. పరిమితం



ఆత్మకూరు మండలంలోని మూలమల్ల కొనుగోలు కేంద్ర వద్ద కుప్పలుగా పోసిన ధాన్యం

» 20 రోజులైనా మొదలు కాని కొనుగోళ్లు
» ఇబ్బంది పడుతున్న రైతులు
» ఈ యాసంగిలో 1.20 లక్షల ఎకరాల్లో వరి సాగు
» వనపర్తి జిల్లాలో లక్ష్యం 3.40 వేల మెట్రిక్ టన్నులు

ఆత్మకూరు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, రామన్‌పాడు, గోపల్‌దిన్నె రిజర్వాయర్ల కింద ప్రధానంగా వరి సాగుచేశారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా రైతులు 1 లక్ష 20 వేల ఎకరాలకు పైగా వరి సాగు చేశారు. దీనికి తోడు సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడంతో రైతులు అత్యధికంగా సన్నవడ్లను సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా 15 మండలాలకు ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీఆర్‌డీఏ 414 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లాలో ఇప్పటి వరకు ఆత్మకూరు, అమరచింత, మదనాపూర్, కొత్తకోట, పెబ్బేరు మండలాలను కలుపుకుని 75 నుంచి 80 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

20 రోజులు గడుస్తున్న కొనుగోలు చేయలే

జిల్లాలో ముందస్తుగా నాట్లు వేసుకున్న రైతులు పంట కోసి ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చానా.. అధికారులు కొనుగోలు చేయడంలేదని ఆరోపిస్తున్నారు. అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలుల కారణంగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చిన ధాన్యం తడిసిపోతాయని రైతులు ఆందోలన చెందుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద ఆరబోసిన ధాన్యం

యాసంగి లక్ష్యం 3.40 వేల మెట్రిక్ టన్నులు

ఈ యాసంగి సీజన్‌లో 1.20 లక్షల ఎకరాలకు గాను 3.40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులు లక్ష్యం పెట్టుకున్నారు. కానీ తేమ కొలిచే యంత్రాలు, కాంటాలు గన్నీ బ్యాగులు కొనుగోలు కేంద్రాలకు చేరకపోవడంతో కొనుగోలు చేసేందుకు ఆలస్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి వరకు కొత్తకోట మండలంలో మాత్రమే ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ప్రభుత్వ గోదాములైన వెల్టూరు, అమరచింత, చిట్యాల గ్రామాలలో ఉన్న గోదాములకు తరలించనున్నట్లు సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు.



20 రోజులు అవుతోంది..

తాను ఐదు ఎకరాల పొలంలో వరి సాగు చేశాను. కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చి 20 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కొనుగోలు చేయడం లేదు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

- ఆంజనేయులు, గోపన్‌పేట, రైతు

తడిచిపోయే అవకాశం ఉంది

ఇటీవల ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. కొద్దిపాటి జల్లులు కురవడంతో పెద్దగా నష్టం రాలేదు. భారీ వర్షాలు కురిస్తే ఆరబెట్టిన ధాన్యం కొట్టుకు పోయే పరిస్థితి వస్తుంది. కేంద్రాలు ప్రారంభించి వారం రోజులైనా నేటికీ కొనుగోలు చేయడం లేదు. అధికారులు చొరవ తీసుకుని ధాన్యం కొనుగోలు చేయాలి.

- సహదేవుడు, మూలమల్ల, వరి రైతు



ఎస్ఎల్‌బీసీలో వేగం పెంచిన రెస్క్యూ బృందాలు

» ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి
» తవ్వేకొద్ది బయట పడుతున్న టీబీఎం శకలాలు
» కన్వేయర్ బెల్ట్‌పై బురదను బయటకు తరలింపు
» టన్నెల్‌లో ఉబికి వస్తున్న నీటి ఊట

దోమలపెంట, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో (టన్నెల్) సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి అన్నారు. ఆదివారం నాటికి ప్రమాద సంఘటనకు 51 రోజులు కావడంతో రెస్క్యూ బృందాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సొరంగంలో జరుగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొరంగంలో ప్రమాద ఘటనలో కూలిపడిన పెద్ద పెద్ద బండరాళ్లను ఎక్స్‌కవేటర్ల సహాయంతో విచ్చినం చేసి లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నామన్నారు. తవ్వకాలలో వెలువడుతున్న టీబీఎం శకళాల తొలగింపులో కార్మికులు నిమగ్నమయ్యారు. నిమిషానికి 10 వేల లీటర్లకుపైగా ఊట నీటిని నిరంతరాయంగా 5 అంచెల వాధానంలో 150 హెచ్‌పీ సామర్థ్యం గల పంపుమోటర్ల సహాయంతో నీటిని



సొరంగం లోపలి నుంచి లోకో ట్రైన్‌లో బండరాళ్లను తరలిస్తున్న సిబ్బంది

బయటకు తరలిస్తున్నారు. గడిచి రెండు రోజులో 30 మీటర్ల వరకు శిథిలాలను తొలగించినట్లు రెస్క్యూ అధికారలు తెలిపారు. సొరంగంలో ఇక ముందు ప్రమాదకరంగా ఉన్న డీ1 ప్రాంతంలో జరిపే తవ్వకాలలో ఎటువంటి ప్రమాదం జరుగకుండా నిరంతరం సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తూ నిపుణుల సూచనలతో శిథిలాల తొలగింపు పనులు చేపడుతున్నారు. మిగిలి శిథిలాలను వారం రోజుల్లో పూర్తిగా తొలగించేందుకు రెస్క్యూ బృందాలు శ్రమిస్తున్నట్లు అధికారలు తెలిపారు. సహాయక చర్యలో ఆర్మీ అధికారులతో పాటు, సింగరేణి జీఎం డీ. భైద్య, రెస్క్యూ టీం మేనేజర్లు రాజేందర్ రెడ్డి,మాధవరావు, ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, హైడ్రా, రైల్వే అధికారి రవింద్రనాథ్ జీఎస్ఐ, ఇరిగేషన్, జెపీ కంపనీ ప్రాజెక్టు సీనియర్ ఇంజనీర్ సంజయ్‌కుమార్ సింగ్ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



వర్షానికి తడవకుండా కుప్ప పోస్తున్న రైతులు



కల్లాల్లో నిల్వ ఉంచిన మిరప పంట

అమ్మేందుకు.. అవస్థలెన్నో

- నడిగడ్డలోనే అత్యధికంగా సాగవుతున్న మిరప సాగు
- పంట విక్రయానికి గుంటూరు, వరంగల్‌కు వెళ్లాల్సిందే !
- మార్కెట్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న రైతులు

మార్కెట్‌లో ఎర్రబంగారినికి డిమాండ్, అందుబాటులో మార్కెట్ సౌకర్యంలేక రైతులు లబోదిబోమంటున్నారు. అలంపూర్, గద్వాల నియోజకవర్గాల్లో మిరప పంటను అత్యధికంగా పండిస్తున్నారు. కానీ సరైన మార్కెట్ సౌకర్యం లేక కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని మార్కెట్లకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. రవాణా ఖర్చులు భరించి వెళ్లలేక రైతులు మధ్య దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోతున్నారు. పంట సాగు సమయంలో రూ.22వేలు క్వింటాలు ధర పలికింది. కానీ విక్రయానికి వెళ్లే సరికి రూ.8 వేలకు పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి గద్వాలలో మిరప మార్కెట్ ఏర్పాటు చేయడంతో పాటు కనీస మద్ధతు ధర ప్రకటించి ఆదుకోవాలని మిరప రైతులు కోరుతున్నారు.

- అయిజ టౌన్, ఆంధ్రజ్యోతి

5

రెండు తడులు ఇస్తేనే..

» చేతికందనున్న పంటలు
» చివరి దశలో నిలిచిన నీటి విడుదల
» డెడ్ స్టోరేజ్‌లో జూరాల ప్రాజెక్టు
» అధికారుల సమన్వయలోపమే రైతులకు శాపం



గద్వాల మండలంలో చివరి ఆయకట్టులో ఎండుతున్న పంటలు

గద్వాల, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): యాసంగిలో జూరాల కుడికాలువ కింద 15వేలు, ఎడమ కాలువ కింద 20 వేల ఎకరాలకు ఏప్రిల్ 15 వరకు సాగునీరు అందిస్తామని అధికారులు ప్రకటించారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేసి సాగుచేశారు. మూడు రోజులు నీరిచ్చి నాలుగురోజులు కాలువలు బంద్ చేశారు. అయితే జూరాల ప్రాజెక్టులో వేగంగా నీటి మట్టం పడిపోవడంతో ఆ తర్వాత రెండు రోజులు నీరిచ్చి ఐదురోజులు బంద్ చేశారు. మరో రెండు తడులు ఇస్తే గట్టెక్కే సమయంలో కాలువలను బంద్ చేయడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పంటను కాపాడుకోవాలని ఇబ్బంది పడుతున్నారు.

అధికారుల సమన్వయ లోపమే..!

ఇరిగేషన్, వ్యవసాయ అధికారుల సవన్వయలోపం రైతులకు శాపంగా మారింది. జూరాల కాలువ కింద ఏప్రిల్ 15వ తేదీ వరకు సాగునీరు అందిస్తామన్న అధికారులు అంతకు ముందే కుడి ఎడమ కాలువల గేట్లు మూసివేశారు. రెండు తడులు ఇస్తే గట్టెక్కే అవకాశం ఉన్నప్పటికీ తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఉండటంతో నీటి విడుదలను నిలిపివేశారు. దీంతో చేతికొచ్చేదశలో ఉన్న పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంది. మొదట నాట్లు వేసిన రైతులు గట్టెక్కినా... ఇంకా దాదాపు 40శాతానికి పైగా పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంది.

ఇరిగేషన్, వ్యవసాయ అధికారుల సమన్వయలోపం రైతులకు శాపంగా మారింది. కుడి ఎడమల కింద 35వేల ఎకరాల వరకు సాగునీరు అందిస్తామని ప్రకటించిన అధికారులు అంతమేరకే సాగు అయ్యే విదంగా చూడాలి. వ్యవసాయ అధికారులు గ్రామాలలో అవగాహన కల్పించాలి. ఇది జరగకపోవడంతో కుడికాలువ పరిధిలో 23వేల ఎకరాలు, ఎడమ కాలువ పరిధిలోని 25వేల ఎకరాలు సాగు చేశారు. అంటే దాదాపుగా 13వేల ఎకరాలు ఎక్కువ సాగుచేశారు. ఇంతటితో ఆగకుండా నాన్‌ఆయకట్టు (కాలువలకు మోటార్లు వేసి) రైతులు మరో 5వేల ఎకరాలలో సాగు చేశారు. దీనిని నిలువరించకోవడంతో జూరాలలో వేగంగా నీటి నిలువలు పడిపోయాయి. ఇది రైతులకు శాపంగా మారింది.

90శాతం రైతులకు నష్టం..

జూరాల కాలువ కింద రెండు తడులు ఇస్తేనే పంటలు పండుతాయి. లేదంటే 90శాతం రైతులు నష్టపోవాల్సి వస్తంది. మొదట నాలుగు రోజుల పాటు ఇచ్చే వారు చివరలో రెండు రోజుల పాటే ఇచ్చారు. ఇప్పుడు పూర్తిగా బంద్ చేశారు. మొదటనే క్రాప్ హాలీడే ప్రకటించి ఉంటే మాకు ఈ పరిస్థితి వచ్చేదికాదు.



- భూపాల్‌రెడ్డి, రైతు కొత్తపల్లి, గద్వాల మండలం



ఆన్‌లైన్ సేవలకు అంతరాయం

- రాజీవ్ యువ వికాసం పథకానికి నేటితో ముగియనున్న గడువు
- అయోమయంలో దరఖాస్తుదారులు



ఖిల్లాఘణపురం తహసీల్దార్ కార్యాలయానికి కుప్పలుగా వచ్చిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారులను ఆన్‌లైన్ సమస్య వేధిస్తోంది. నిరుద్యోగ యువత ఆర్థికాభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే నిరుద్యోగుల సంఖ్య రోజు రోజుకు పెరగడంతో ఆన్‌లైన్ సేవలకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగులకు రూ.50వేల నుంచి రూ.4 లక్షల వరకు యూనిట్లను అందజేయడానికి శ్రీకారం చుట్టింది. నేటితో గడువు ముగుస్తుండడంతో దరఖాస్తుదారులు అయోమయంలో పడిపోయారు. మీ సేవ కేంద్రం నిర్వాహకులు రాత్రి పగలు పని చేసిన 10 దరఖాస్తులకు మించి కావడం లేదు. ఈ పథకం మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. తరువాత ఏప్రిల్ 14 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు మీ సేవ కేంద్రాలకు పోటెత్తారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ, క్రిస్టియన్, బీసీలు దరఖాస్తు చేసుకోవాలంటే ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పని సరి చేశారు. మీ సేవ కేంద్రాలకు, తహసీల్దార్ కార్యాలయాలకు దరఖాస్తుదారుల రద్దీ పెరిగింది. కుల, ఆదాయం పత్రాల కోసం మీసేవ కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసుకున్న అనంతరం అప్రూవల్ వచ్చే వరకు గడుబు ముగియడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలకు వరుస సెలవులు ఉండటంతో దరఖాస్తుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకానికి మండలంలో ఇప్పటి వరకు ఆన్‌లైన్ ద్వారా సుమారు 1,400 దరఖాస్తులు, ఆఫ్‌లైన్ ద్వారా 6 దరఖాస్తులు స్వీకరించారు. గ్రామాల్లో యువతకు రాజీవ్ యువ వికాసం పై అవగాహన లేకపోవడంతో దరఖాస్తు చేసుకోవడానికి ఆలస్యం అవుతోంది. ఈనెల 12, 13, 14వ తేదీల్లో వరుసగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఇవ్వడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మరోసారి గడువును పెంచాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

దరఖాస్తులకు గడువు పెంచాలి

ఆన్‌లైన్ సమస్య తలెత్తడంతో దరఖాస్తుదారులు అయోమయంలో ఉన్నారు. దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం గడవు పెంచాలి. సైట్ సమస్య రావడంతో మండల కేంద్రానికి ప్రతీరోజు రాకపోకలు కొనసాగించడానికి అనవసరపు ఖర్చు పెరుగుతోంది. ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి.



- సాదయ్య, నిరుద్యోగి, అప్పారెడ్డిపల్లి

గడువు పెంపునకు ఆదేశాలు రాలేదు

రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తుకు ఆన్‌లైన్ అంతరాయం వస్తుందని లబ్ధిదారులు మా దృష్టికి తెచ్చినా గడువు పెంపునకు ప్రభుత్వం నుంచి తమకు ఆదేశాలు రాలేదు. సెలవు రోజుల్లో సైతం ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించారు. మండలంలో ఇప్పటి వరకే 1,400 ఆన్‌లైన్ దరఖాస్తులు, ఆఫ్‌లైన్‌లో 6 దరఖాస్తులు వచ్చాయి. తదుపరి ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతుంది.



- వెంకటాచారి, ఎంపీడీవో, ఖిల్లాఘణపురం

తాగునీటి సమస్య తీర్చాలని ధర్నా

● రుక్కంపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన



ధర్నా చేస్తున్న రుక్కంపల్లి గ్రామస్థులు

నవాబ్‌పేట, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రుక్కంపల్లిలో వారం రోజులుగా తాగునీరు రావడం లేదంటూ గ్రామానికి వెంటనే తాగునీరు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నీరటి రాంచంద్రయ్య ఆధ్వర్యంలో యన్మనగండ్ల-ఇప్పటూర్ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్‌భగీరథ అధికారులు ధర్నా వద్దకు చేరుకుని, గ్రామానికి నీరు సరఫరా చేసే వాటర్ ట్యాంకు వద్దకు వెళ్లి నీటిని విడుదల చేయించారు. గ్రామంలోని పలు ఇళ్లకు నీరు రాకపోవడంతో వెంటనే గేట్ వాల్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ధర్నాలో రాములు, శ్రీను, చెన్నయ్య పాల్గొన్నారు.

హక్కులు, బాధ్యతలు రెండు కళ్లు

● ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నిరంతర ఉద్యమం
● టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు కిష్టయ్య
● మహబూబ్‌నగర్‌లో ప్రారంభమైన సంఘం 12వ ఆవిర్భావ వేడుకలు



జెండాను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు కిష్టయ్య

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : హక్కులు, బాధ్యతలు ఉద్యమానికి రెండు కళ్లలాంటివని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు కిష్టయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 12వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టయ్య యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఫెడరేషన్ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. రాష్ట్రంలో 2014 ఏప్రిల్ 13న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఏపీ యూటీఎఫ్‌గా ఉన్న సంఘం టీఎస్ యూటీఎఫ్ ఏర్పడిందన్నారు. యూటీఎఫ్ 1974 ఆగస్టు 10న ప్రారంభమైందని, ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లుగా, తెలంగాణ రాష్ట్రంలో 12 ఏళ్లుగా నాటి నుంచి నేటి వరకు అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, వెంకటేష్, కోశాధికారి భాస్కర్, నాయకులు మన్యం, కిష్ట్యనాయక్, అజయ్‌కుమార్, శివరాజ్, జయంతి, ఖాదరయ్య పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

● ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డి
● ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మూసాపేట/దేవరకద్ర, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ పొందాలని ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లి, దేవరకద్ర మండలం గుడిబండ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, రైతుల సంక్షేమం, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక



కొమిరెడ్డిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి మద్దతు ధర, సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులకు శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం గ్రామంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌రెడ్డి, మూసాపేట మండల అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్, తోట శ్రీహరి, మాజీ ఎంపీపీలు బగ్గి కృష్ణయ్య, నాగార్జున్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్, నాయకులు విజయమోహన్‌రెడ్డి, బాలనర్సింహులు, జగదీశ్వర్, కృష్ణయ్య, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం



జడ్చర్లలో ఊరేగింపు నిర్వహిస్తున్న ఎంబీ చర్చి సండే స్కూల్ విద్యార్థులు

జడ్చర్ల, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : మట్టల ఆదివారం పండుగను జడ్చర్లలో క్రిస్టియన్లు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రై డే, ఈస్టర్ పండుగకు ముందు వచ్చే ఆదివారం మట్టల పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఏసు క్రీస్తుకు సిలువ వేయకముందు యేరుషలేము పురవీధుల గుండా గాడిదపైన మట్టలు చేత పట్టుకుని ఊరేగిస్తారని, ఆ సంఘటనకు గుర్తుగా మట్టల ఆదివారం నిర్వహిస్తారని ఎంబీ చర్చి పాస్టర్ విలియమ్‌బెత్ వివరించారు. బేతని ఎంబీ చర్చి సండే స్కూల్ విద్యార్థులతో జడ్చర్ల పట్టణంలోని పలు కాలనీల్లో మట్టలను చేతిలో పట్టుకుని, పాటలు పాడుతూ ఘనంగా నిర్వహించారు. ఫిలమోన్, సౌమ్యసుశాంత్, నవరత్నకుమారి, హిమరాణి, సుస్మిత, వెన్నెల, శ్రేష్ఠ, శైలజ, రీనా, పల్లవి, పింకీ, టోనీవిల్సన్, జాన్‌ఆస్టిన్, అలెక్స్, జీవన్, సాంసన్, దయమని, సామ్యూల్, సుస్మిత్, బన్నీ రాజ్, రాజు, సందీప్, అరుణ్, యాకోబు, జయ రాజ్, డ్యానీ, డేవిడ్, వినోద్ పాల్గొన్నారు.

దక్షిణామూర్తి ప్రతిష్ఠాపన మహోత్సవం

● నేడు ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమం

మహబూబ్‌నగర్ న్యూటౌన్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ పట్టణంలోని శ్రీనివాస కాలనీలో గల ఊరగుట్ట అయ్యప్ప దేవాలయంలో దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, అభిషేకాలు, అంకురారోపణం, అగ్ని ప్రతిష్ఠాపన, దీక్షాహోమం, జలాదివాసం, మంగళహారతి నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రదోష పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. సోమవారం విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందని ప్రధాన అర్చకులు ఇరువెంటి రఘుపతి శర్మ తెలిపారు. పూజల్లో అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణంలోని పలు ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.



దక్షిణామూర్తి స్వామికి అభిషేకం చేస్తున్న భక్తులు

'అంబేడ్కర్ ఆశయాలను నెరవేరుస్తున్నది బీజేపీనే'



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పించి మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నారాయణపేట, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ ఆశయాలను నేరవేస్తున్నది ప్రధాని నరేంద్ర మోదీ బీజేపీ ప్రభుత్వమేనని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహిందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాజ్యాంగాన్ని రక్షిస్తున్నద బీజేపీ మాత్రమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామం, వార్డులలోని దళిత వాడల్లో పార్టీ ముఖ్య నాయకులు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో కృష్ణ, ఆశప్ప, సుజాత, పోషల్ వినోద్‌కుమార్, వెంకట్రాములు, శ్రీనివాస్, వెంకటయ్య పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

\- సీపీఐ జిల్లా కార్యదర్శి బాలనర్సింహ



అచ్చంపేట మండలంలోని ఈగలపెంటలో జెండా ఆవిష్కరణ చేస్తున్న సీపీఐ నాయకులు

దోమలపెంట, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : నిరంతరం పేదల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసేది కమ్యూనిస్టులని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలనర్సింహ అన్నారు. ఆదివారం ఈగలపెంటలో ఆ పార్టీ శతాబ్ధి ఉత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలపై తమ పార్టీ అలుపెరుగని పోరాటం కొనసాగిస్తోందని, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై దోమలపెంట భవన నిర్మాణ కార్మిక సంఘం నుంచి 15 మంది కార్మికులు తమ పార్టీలో చేరారని తెలిపారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక అధ్యక్షుడు నాగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు శివశంకర్, కేశవులు, గోపాల్, సుండిపెంట నాయకులు పులిరాజు, అన్వర్‌బాషా, దోమలపెంట నూతన కమిటీ విష్ణు, నాగేశ్వర్‌రావు, ప్రసాద్‌తో పాటు మరికొందరు ఉన్నారు.

'దళితుల మీద దాడులపై విచారణ చేపట్టాలి'

మిడ్జిల్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని దళితులపై జరుగుతున్న దాడులపై కలెక్టర్, ఎస్పీ గ్రామాలను సందర్శించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రాములు అన్నారు. ఆదివారం మండలంలోని బైరంపల్లి గ్రామాన్ని ఎమ్మార్పీఎస్, కేవీపీఎస్, సీఐటీయూ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. గ్రామంలోని కొందరు బీసీ నాయకులు శ్రీరామ నవమి రోజు దళితులను ఆంజనేయస్వామి ఆలయంలోకి రాకుండా అడ్డుకున్న విషయం తమకు ఆలస్యంగా తెలిసిందన్నారు. దళితులను కించపరిచే విధంగా చూస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాక తప్పదని హెచ్చరించారు. కులమత భేదాలతో గ్రామంలో దాడులు జరిగే ప్రమాదముందని, దాడులకు ప్రేరిపించే నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు వీలుంటుందన్నారు. అంతకు ముందు ఎస్సై శివనాగేశ్వర్‌నాయుడు గ్రామంలో ఇరు వర్గాల వారిని పిలిపించి మాట్లాడారు. గ్రామంలోని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్‌మాదిగ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మీసాల కురుమయ్య, కార్యదర్శి మాణిక్యరాజు, సీఐటీయూ జిల్లా నాయకులు జగన్, దీప్లానాయక్, నాగరాజు, గ్రామస్థులు రమేష్, ఈశ్వర్, చెన్నయ్య, పరశురాములు, మన్యం, శేఖర్, శివ, శ్రీకాంత్, కళ్యాణ్, విష్ణు, జంగయ్య, అరుణ్‌లతో పాటు తదితరులున్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ● వేపూర్‌లో జై బాపు-జై భీమ్- జై సంవిధాన్

కల్వకుర్తి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు-జైభీమ్-జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కల్వకుర్తి మండలం వేపూర్ గ్రామంలో జరిగిన అంబేడ్కర్ రాజ్యాంగ పరిరక్షణ, గాంధీ సందేశం గడపగడపకు వివరించేందుకు పాదయాత్ర ఆదివారం నిర్వహించారు. అంతకు ముందు డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఆచరిస్తామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో గడపగడపకు కార్యకర్తలు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత, బీసీల కులగణన చేపట్టి వారికి 42శాతం రిజర్వేషన్లు కేటాయించడానికి అసెంబ్లీలో బిల్లు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అణచివేస్తోందని ఆరోపిస్తూ బీజేపీ తన సొంత ఎజెండాను అమలుపరుస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు మల్లేష్, శ్రీధర్, లింగమయ్య, రాకేష్, రాములు, పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీస బాలరాజు, నాయకులు వంశీ, రవి, యుగంధర్, వెంకటేష్, సురేశ్, గణేశ్, చంద్రకాంత్ పలువురు నాయకులు ఉన్నారు.



వేపూర్‌లో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

ప్రాజెక్టులపై పాలకుల దోపిడీ

\- పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి

అచ్చంపేట టౌన్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి పాలమూరు జిల్లా నీటి ప్రాజెక్టులపై పాలకుల దోపిడీ కొనసాగుతుందని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మన ప్రాంత ప్రజా ప్రతినిధుల బాధ్యతారాహిత్యం వలన దశాబ్దాలుగా ఉమ్మడి జిల్లా అనేక విధాల నష్టపోతుందన్నారు. మన జిల్లా సమస్యలపై ఇతర సమస్యలు తెలియజేస్తూ పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్ ద్వారా జిల్లా సమస్యలు పరిష్కరించాలని గతంలో ప్రభుత్వానికి లేఖ అందజేశామన్నారు. ఉమ్మడి జిల్లా రైతులను ముంచి నల్లగొండ జిల్లాకు నీళ్లు తరలించుకుపోవడానికి యుద్ధ ప్రాతిపదికన సన్నాహాలు చేస్తున్నారన్నారు. ఈ కుట్రలు, అన్యాయాన్ని జల దోపిడిని అడిగి నిలదీసే స్థానిక ప్రజా ప్రతినిధులు లేకుండా పోయారన్నారు. అప్పర్ ప్లాట్ మండలాలకు ఎన్నికల ముందు ఎత్తిపోతల పథకాల ద్వారా నీళ్లు ఇస్తామని చెప్పి అవి మాటలుగానే మిగిలిపోయాయన్నారు. ఏదుల నుంచి నల్లగొండ జిల్లాకు నీళ్లు తరలించే జీవో నెంబరు 11ను రద్దుచేసి జూరాల నుంచి కూడా నీళ్లు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నీళ్లు ఈ రెండు జిల్లాలకే చెందే విధంగా ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. బల్మూరు ప్రాంతంలోని రైతుల భూములు ముంపునకు గురికాకుండా రామగిరి, రసూల్ చెరువు ప్రాంతంలోనే రిజర్వాయర్ నిర్మించాలన్నారు. నేడు ఉమ్మడి పాలమూరు జిల్లా జల వనరుల పథకాల నిర్మాణాలు, ముంపు పరిష్కారాలు ఇతర సమస్యలపై ప్రభుత్వానికి నివేదికలు అందించేందుకు సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో నిర్వహించే సదస్సులో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు అధ్యయన వేదిక అచ్చంపేట కన్వీనర్ లక్ష్మీనారాయణ, ముద్దునూరి లక్ష్మీనారా యణ, జక్కా రామస్వామి, గోపాల్, వెంకటేష్, బాలస్వామి, రఘుపతిరావ్, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు అధ్యాయన వేదిక కన్వీనర్ రాఘవాచారి

మైసమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం నాయినోనిపల్లి గ్రామ శివారులో వెలిసిన నాయినోనిపల్లి మైసమ్మ దేవత దర్శనం కోసం ఈ ఆదివారం భక్తులు పోటెత్తారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ ఆదివారం దాదాపు 20వేల మంది భక్తులు మైసమ్మ దేవతను దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల నుంచి ఈ ఆదివారం టికెట్ల ద్వారా రూ.36,180, హుండీ ద్వారా రూ.1,01,482 మొత్తం రూ.1,37,662 ఆదాయం వచ్చినట్లు చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, ఈవో రామేశ్వర్‌శర్మ తెలిపారు.

ముని రంగస్వామి జాతర ప్రారంభం

అమరచింత, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : కొలిచేవారికి కొంగు బంగారంగా వెలిసిన చింతల మునిరంగ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని నందిమల్లలో వెలిసిన ముని రంగస్వామి ఉత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగుతున్నాయి. మొదటి రోజు ఆదివారం స్వామి వారికి ఆరాధన, అర్చన ప్రభతో పాటు రాత్రి 11 గంటలకు ప్రభోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సోమవారం రాత్రి నిర్వహించే రథోత్సవం కోసం ఆలయ కమిటీ సభ్యులు భజన మండలి సభ్యులు ఏర్పాట్లను పూర్తి చేశారు.

25 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000వ బ్యాచ్ పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం సమావేశమయ్యారు. తాము చదువుకున్న బడిలో 25ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. ఈ సందర్భంగా చదువుకున్న తరగతి గదిలో బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు. తమకు చదువు నేర్పిన గురువులు గోపాల్‌రావు, వెంకటస్వామి, పోచన్న, సుదర్శన్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డిలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్వర్ణలతరాణి, శ్రీదేవి, సుజాత, గడ్డికోపుల ఎల్లయ్య, ప్రకాశ్‌గౌడ్, దేవేందర్, లింగారెడ్డి, మదన్‌మోహన్, మురళీ మోహన్, శంకర్, రాము, అంజి, లింగస్వామి పాల్గొన్నారు.



ఆరు అడుగుల అంబేడ్కర్ చిత్రం

నారాయణపేట మండలం జాజాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు కంగలి వెంకటేశ్ ముగ్గుల రంగులతో ఆరడుగుల అంబేడ్కర్ బొమ్మను చిత్రీకరించారు. దాదాపు పది గంటల పాటు శ్రమించి ఈ బొమ్మను గీసినట్లు తెలిపారు. ఈ చిత్రాన్ని అంబేడ్కర్‌కు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

\- నారాయణపేట రూరల్ (ఆంధ్రజ్యోతి)

క్రైం కార్నర్

ఆవుపై అడవి జంతువు దాడి



వ్యవసాయ పొలంలో అడవిజంతువు దాడిచేసిన సంఘటనలో మృతి చెందిన ఆవు

జడ్చర్ల, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): పొలంలో కట్టేసిన ఆవుపై అడవి జంతువు దాడి చేసిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం కోడ్గల్ గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. కోడ్గల్ గ్రామానికి చెందిన కావలి నర్సిములు అనే వ్యక్తి తన ఆవును వ్యవసాయ పొలం వద్ద రోజుమాదిరిగానే కట్టేశాడు. రోజు మాదిరిగానే పాలుపితకడానికి వెళ్లిన నర్సిములుకు, ఆవుపై అడవిజంతువు దాడి చేసి, మెడను కొరికేస్తుండగా చూసాడు. అది గమనించి గట్టిగా అరవడంతో అడవి జంతువు అక్కడి నుంచి పారిపోయింది. కాగా అడవిజంతువు దాడిచేయడంతో ఆవు మృతి చెందింది. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని బాధిత పాడిరైతు కావలినర్సిములు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఆవుపై దాడికి పాల్పడింది హైనా ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.

అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

జడ్చర్ల, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : జడ్చర్ల మునిసిపాలిటీలోని జవహర్ నగర్ కాలనీలో అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి చెందిందని జడ్చర్ల ఎస్ఐ మల్లేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... మునిసిపాలిటీలోని పాతబస్టాండులో స్వీపర్‌గా పనిచేస్తున్న కాగులఅంజమ్మ(73) ఆదివారం అనుమానాస్పదస్థితిలో మృతిచెందిందని తెలిపారు. జవహర్‌నగర్ కాలనీలో కుమారుడు కాగుల నగేశ్‌తో కలిసి జీవిస్తుందని, మద్యం తాగే అలవాటు ఉందని తెలిపారు. ఉదయం ఇంటికి వచ్చిన నగేశ్‌కు ఇంటి గడప ముందు తలకు గాయం అయి అంజమ్మ మృతి చెందిందంటూ బంధువులకు, కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. తలకు గాయమై కింద పడి ఉండటంతో కాగుల అంజమ్మ మృతిపై విచారణ చేపట్టాలంటూ కుమారుడు కాగుల రాము ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించి, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మల్లేష్ తెలిపారు.

ఇరువర్గాలపై కేసు

నవాబ్‌పేట, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రాత్రి వేళ నడుచుకుంటూ వెళ్తున్న యువకులకు ఎదురుగా టిప్పర్ వేగంగా వెళ్తుండగా, ఆపి ప్రశ్నించినందుకు దాడి చేసిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని కారూర్ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కారూర్ గ్రామానికి చెందిన శ్రీనివాసులు, శివకుమార్‌లు రాత్రి పది గంటల ప్రాంతంలో కారూర్ నుంచి ఇప్పటూర్ వైపు నడుచుకుంటూ వస్తున్నారు. మల్లారెడ్డిపల్లికి చెందిన యాదయ్య టిప్పర్ డ్రైవర్ మట్టి నింపుకుని తన పొలంలో పోసేందుకు వేగంగా వస్తుండగా నడుచుకుంటూ వెళ్తున్న యువకులు ఆపి నిదానంగా వెళ్లమని చెప్పారు. దీనికి కోపంతో యాదయ్య, శ్యామ్‌సుందర్‌లు దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రం తెలిపారు. అలాగే మట్టి తీసుకుని కారూర్ నుంచి మట్టి పొలానికి తీసుకెళ్తుండగా తమ గ్రామాల నుంచి మట్టి తరలిస్తూ తమకు డబ్బులు ఇవ్వాలని కారూర్‌కు చెందిన శ్రీనివాసులు, శివకుమార్ టిప్పర్‌ను ఆపి తమపై దాడి చేశారంటూ యాదయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రం ఆదివారం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



కాలు విరిగిన ఆర్ఎంపీ స్వామి

పాన్‌గల్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన పాన్‌గల్ మండలంలోని అన్నారం, దావాజీపల్లి గ్రామాల మధ్యన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాన్‌గల్ మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ స్వాములు, వనపర్తి మండలం నాగవరానికి చెందిన నాగేంద్ర ఇద్దరు బైకులు ఎదురెదురుగా ఢీకొట్టుకున్నారు. దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనలో నాగేంద్రంకు తీవ్ర గాయాలు కాగా.. అంబులెన్స్‌లో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్ఎంపీ స్వామికి కాలు విరిగినట్లు స్థానికులు తెలిపారు. స్వామిని కర్నూల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్‌ను వివరణ కోరగా మాకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

బైక్ చోరీ

ఉండవల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా సమీపంలో పార్క్ చేసిన బైక్ చోరీకి గురైందని కర్నూలు పట్టణం ఇందిరాగాంధీనగర్ వాసి బైక్ యజమాని చాకలి భాస్కర్ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని శనివారం రాత్రి తెలిపారు. ఈ నెల 8వ తేదీన పుల్లూరు టోల్ ప్లాజా వద్ద పార్క్ చేసి తన బావ మధు కోసం వెళ్లాడు. కొంత సమయం అనంతరం వచ్చి చూడగా బైక్ కనిపించక పోవడంతో ఆందోళనకు గురై అక్కడి స్థానికులను వాకబు చేశారు. అన్ని ప్రాంతాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవ డంతో బైక్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా, దర్యాప్తు చేస్తున్నా మని ఎస్ఐ తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

● ప్రముఖ కవి జనజ్వాల



రక్తదానం చేస్తున్న జైభీమ్ స్వచ్ఛంద సేవ సంస్థ, మాల మహానాడు సభ్యులు

వనపర్తి వైద్యవిభాగం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రక్తదానం చేయడమంటే ఆపదలో ఉన్న మరో వ్యక్తికి ప్రాణదానం చేయడంతో సమానమని ప్రముఖ కవి జనజ్వాల అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రక్తనిధి కేంద్రంలో జై భీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ, మాల మహానాడు సంయుక్త ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయుల బాటలో అందరు సమాజ హితం కోసం పాటుపడాలన్నారు.

సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్, ఐటీఐ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఆవుల కురుమూర్తి, బండారు శ్రీనివాసులు, పావనం చంద్రశేఖర్, కంటే నిరంజనయ్య, గంధం నాగరాజు, రాధాకృష్ణ, భైరోజు చంద్రశేఖర్, జెట్టి వెంకటస్వామి, రాంబాబు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మేందుకు అవస్థలెన్నో!



గుంటూరు మార్కెట్‌కు మిరపను లోడ్ చేస్తున్న కూలీలు



ఏసీ గోదాముల్లో నిల్వ ఉంచేందుకు బారులు తీరిన వాహనాలు

● ఎర్ర బంగారానికి మార్కెట్ సౌకర్యం ఏదీ?

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నడిగడ్డలోనే అత్యధికంగా సాగవుతున్న మిరప పంట
- పంట విక్రయానికి గుంటూరు, వరంగల్‌కు వెళ్లాల్సిందే !
- మార్కెట్ సౌకర్యం లేక ఏసీ గోదాముల్లోనే..
- విక్రయాలకోసం మార్కెట్‌కు వెళ్లలేక మధ్య దళారులకు విక్రయిస్తున్నరైతాంగం
- అలంపూర్, గద్వాల, అయిజ మార్కెట్లలో కొనుగోళ్లు ప్రారంభించాలంటున్న రైతులు

అయిజ టౌన్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లాలో పండుతున్న వివిధ రకాల వ్యవసాయ పంటల్లో వరి, పత్తి, మిరప పంటలు ప్రధానమైనవి. ఏటా పండుతున్న ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసేందుకు గానూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. పత్తి కొనుగోలు కోసం సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసింది. కానీ ఎర్ర బంగారంగా పిలుచుకునే మిరప పంటను కొనుగోలు చేసేందుకు మాత్రం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోక పోవటంతో మిరప పండించిన రైతులు విక్రయాలకు మాత్రం తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే నడిగడ్డగా పిలువబడే అలంపూర్, గద్వాల నియోజకవర్గాల్లోనే మిరప పంటను రైతులు అత్యధికంగా పండిస్తున్నారు. కానీ పంట దిగుబడులను అమ్ముకునేందుకు సరైన మార్కెట్ సౌకర్యం లేక వందల కిలోమీటర్ల దూరంలో ఉండే కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని మార్కెట్లకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.

ఉమ్మడి జిల్లాలో మిరప సాగు ఇలా...

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 2022-23 వ్యవసాయ సంవత్సరంలో 72,523 ఎకరాల్లో మిరప పంట సాగవగా ఇందులో 52,136 ఎకరాలు కేవలం గద్వాల జిల్లాలోనే సాగైంది. 2023-24 ఏడాదిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 84,451 ఎకరాల్లో మిరప సాగవగా, ఇందులో గద్వాల జిల్లాలో సాగైన మిరప పంట 65,115 ఎకరాలుగా ఉంది. 2024-25 ఈ ఏడాదిలో అయిదు జిల్లాల్లో సాగైన మిరప పంట 85,849 ఎకరాలు. కానీ ఒక్క గద్వాల జిల్లాలోనే 75,842 ఎకరాల్లో రైతులు మిరప పంటను సాగుచేశారు.

మార్కెట్ సౌకర్యం లేక అవస్థలెన్నో..!

నడిగడ్డగా పిలువబడుతున్న గద్వాల జిల్లాలో ఇంతపెద్ద ఎత్తున మిరపపంటను సాగుచేస్తుండగా పంటను విక్రయించుకునేందుకు సరైన మార్కెట్ సౌకర్యం లేక రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. పంట దిగుబడులను విక్రయించేందుకు గానూ దాదాపు అయిదు వందల కిలోమీటర్లకు పైగా దూరం ఉండే తెలంగాణలోని వరంగల్‌కు గానీ, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు కానీ వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. వీటితో పాటూ 150 కిలోమీటర్ల దూరంలో ఉండే కర్ణాటకలోని సింధనూరుకు, 416 కిలోమీటర్ల దూరంలో ఉండే బ్యాడిగికి వెళ్లి మిరపను రైతులు విక్రయించుకోవాల్సి వస్తుంది. మరికొన్నిసార్లు 220-250 కిలోమీటర్ల దూరంలో ఉండే హైదరాబాదుకు వెళ్లి పంట ఉత్పత్తులను విక్రయించాల్సి వస్తుంది. మూడు రాష్ట్రాల పరిధిలో ఎటు చూసినా 150 కిలోమీటర్ల దూరానికి పైగానే మార్కెట్ సౌకర్యాలు ఉన్నాయి.

దీంతో అంత దూరం రవాణా ఖర్చులు భరించి వెళ్లలేక రైతులు మధ్య దళారులకు తక్కువ ధరైనా విక్రయిస్తున్నారు.

తడిసి మోపెడౌతున్న రవాణా చార్జీలు

ఒక్కో ఎకరంలో పంట దిగుబడులు బాగా వస్తే 15 నుంచి 20 క్వింటాళ్లు పండుతుంది. గుంటూరు, వరంగల్ లాంటి మార్కెట్‌కు మిరపను విక్రయానికి తీసుకువెళ్లాలంటే డీసీఎం, బొలెరో వాహనం కోసం రావాణా చార్జీల రూపంలో క్వింటాల్‌కు రూ. 280 నుంచి 300 వరకు చెల్లించాల్సి వస్తుంది. హైదరాబాదు, బ్యాడిగి లాంటి ప్రాంతాలకైతే క్వింటాకు రవాణా చార్జీలు రూ. 200 నుంచి 220 చెల్లించాల్సి వస్తుంది. సింధనూరు మార్కెట్‌కు మిరపను తరలిస్తే క్వింటాల్‌కు రూ. 180 వరకు రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. గద్వాల జిల్లా నుంచి మిరప విక్రయానికి అత్యధికంగా గుంటూరు మార్కెట్‌కు వెళుతున్న రైతులు ఎకరం పొలంలో పండిన దాదాపు 18 క్వింటాళ్ల మిరపకు రవాణా చార్జీలే రూ.5,040 చెల్లించాల్సి వస్తుంది.

ఏసీ గోదాంలో నిల్వ ఖర్చు అదనం

జోగుళాంబ గద్వాల జిల్లాలో పండించిన మిరపను ఎప్పటికప్పుడు విక్రయించుకునేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవటంతో రైతులు స్థానికంగా ఉండే ఏసీ గోదాములను ఆశ్రయిస్తున్నారు. అక్కడ నిల్వ ఉంచాలంటే ఒక్కో మిరప బస్తాకు రూ.180 నుంచి 200 వరకు రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. మిరప పంటకోసే సమయం జనవరిలో మొదలై ఏప్రిల్‌లో ముగుస్తుంది. గిట్టుబాటు ధర కోసం రెండు నెలలు అదనంగా కలుపుకుని రైతులు అందాజు ఆరు నెలలు తమ ఉత్పత్తులను ఏసీ గోదాములో ఉంచాల్సి వస్తుంది. ఎకరం పంట దిగుబడికి 40 నుంచి 45 బస్తాలు ఉండటంతో మరో రూ.9 వేలు అదనంగా చెల్లించే పరిస్థితి ఉంది.

రూ. ఆరు లక్షల నష్టం వచ్చింది

ఎనిమిది ఎకరాలు కౌలుకు తీసుకుని మిరప పంటను సాగుచేస్తే నాకు ఆరు లక్షలు నష్టం వచ్చింది. స్థానికంగా మార్కెట్ సౌకర్యం లేకపోవటంతో గిట్టుబాటు ధర వచ్చే వరకు ఏసీ గోదాములో 40 క్వింటాళ్ల మిరపను 18 నెలలు నిల్వ ఉంచాను. నేను మొదటి క్రాప్ మొదలు పెట్టినప్పుడు క్వింటాల్ రూ. 22వేలు ఉంది. కానీ చివరికి ధరలు తగ్గటంతో, గిట్టుబాటు ధరల కోసం వేచి చూసి చివరికి గుంటూరు మార్కెట్‌లో 8 వేలకు క్వింటాలు అమ్ముకున్నాను.

- బడేసాబ్ యాదవ్, రైతు, ఈడిగోనిపల్లి

ప్రభుత్వానికి నివేదిస్తాం

జోగుళాంబ గద్వాల జిల్లాలో మిరప కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తాం. మా నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సహకారంతో ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకు వెళతాం. వాస్తవంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఇతర ప్రాంతాల కంటే మా నడిగడ్డలోనే మిరప పంటను రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. కచ్చితంగా మిరప కొనుగోలును ఏర్పాటు చేయాలి.

- దొడ్డెప్ప, మార్కెట్ యార్డు చైర్మన్, అలంపూర్

అంగరంగ వైభవంగా రథోత్సవం

- లక్ష్మీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బాలల హక్కుల పరిరక్షణ రాష్ట్ర చైర్‌పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి

కృష్ణ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా కృష్ణా మండలం గుడెబల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు ప్రసాదం, పూలు, శాలువాతో సన్మానించారు. స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆలయ ప్రాంగణంలో కోనేరు పక్కన పాల ఉట్లు కార్యక్రమం వీక్షించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వామి వారి కరుణ కటాక్షాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తనయుడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు కొత్తకోట సిద్ధార్థ్ రెడ్డి, జగదబి రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, రవీందర్, గుండప్ప, కృష్ణమూర్తి, వేణుగోపాల్, రాకేష్, నరేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



రథోత్సవంలో పాల్గొన్న కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తదితరులు



రథాన్ని లాగుతున్న భక్తులు

లింగమయ్యా.. వెళ్లొస్తాం..

- భక్తజన సంద్రంగా సలేశ్వరం
- మూడు రోజుల్లో 3 లక్షల మందికి పైగా భక్తులు
- శివనామస్మరణతో మార్మోగిన నల్లమల
- పలుచోట్ల ట్రాఫిక్ జామ్
- బస్సులు నడపొద్దని ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు
- తిరుగు ప్రయాణానికి తప్పని తిప్పలు



అలసిసొలసి కూర్చున్న భక్తులు

అచ్చంపేట, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): సలేశ్వర లింగమయ్య స్వామిని దర్శించుకొనేందుకు ఏటేటా భక్తుల తాకిడి పెరుగుతున్నది. లింగమయ్యస్వామి చైత్ర పౌర్ణమి రోజుకు రెండు రోజులు ముందు రెండు రోజులు తరువాత స్వామి దర్శనం ఉంటుంది. చెంచులే ప్రధాన పూజారులుగా స్వామి సేవలో తరిస్తారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో నల్లమల అభయారణ్యం భక్తజన సంద్రంగా మారింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. స్వామి దర్శనం కోసం గంటల కొద్దీ క్యూలైన్లలో నడక దారిలో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అష్టకష్టాలు పడుతూ లింగమయ్యను దర్శనం చేసుకొని పోయివస్తాం లింగమయ్యా అంటూ భక్తులు తిరుగు పయనమయ్యారు. ఆదివారం కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. ఆర్టీసీ అధికారులు మధ్యాహ్నం నుంచి బస్సులు నడపక పోవడంతో తిరుగు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా, లింగమయ్య దర్శనానికి వచ్చిన ఓ మహిళ బస్సు ఎక్కే ప్రయత్నంలో స్వల్ప గాయాలయ్యాయి.

● సలేశ్వరం పరిసరాల్లో కోరికల కోటలు

సలేశ్వర లింగమయ్య దర్శనం తరువాత స్వామి క్షేత్రంలో తమ కోరికలు నెరవేరాలని రాళ్లతో పేర్చి కోటలు కడతారు.. కొత్త ఇల్లు కట్టుకోవాలంటే బండరాళ్లను ఒకదానిపై మరొక రాయిని పేర్చుతారు. తమ పిల్లల పెళ్లి కావాలని చిన్న పందిరి వేస్తారు. సంతానం కలగాలని కొత్త వస్త్రాలతో ఊయలలు కడతారు. ఇలాంటి ఆనవాళ్లు ఆలయ పరిసరాల్లో దర్శనమిస్తున్నాయి. కోరిన కోరిక తీరగానే మొక్కు తీర్చు కొనేందుకు కొత్త జంటలు, చిన్నపిల్లల తల్లిదండ్రులు ఈ క్షేత్రానికి తరలి వస్తున్నారు.


● ప్రభుత్వ సహకారం ఉండాలి

ఏటేటా భక్తులు ఎక్కువగా వస్తున్నారు. మోకాళ్ల కురువ నుంచి లోయ మొత్తం భక్తులు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశాం. 40 మంది చెంచు వలంటీర్లు పని చేస్తున్నారు. స్వామి వారికి ప్రధాన పూజారిగా తోకల చిన్నమల్లయ్య పూజలు చేస్తున్నాడు. ఆలయ కమిటీ నుంచి 12 వాకీటాకీలను సమకూర్చుకొని ఎక్కడ ఏమి జరిగినా తక్షణమే తెలుసుకొని పోలీసుల సహకారంతో ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. ఈ క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలంటే మా సంప్రదాయాల కనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి చేయాలి.

-తోకల గురువయ్య, సలేశ్వర లింగమయ్యస్వామి ఆలయ కమిటీ కార్యదర్శి



లింగమయ్య దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు



లింగమయ్య దర్శనానికి బారులు తీరిన భక్తులు

జాతీయ స్థాయి పోటీలకు

క్రీడాకారుడి ఎంపిక



:హర్షవర్ధన్‌నాయక్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మణిపూర్ ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు మణిపూర్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 టోర్నీలో పాల్గొనే జిల్లాలో జడ్చర్ల మండలం పెద్దాయకుంట తండాకు చెందిన క్రీడాకారుడు హర్షవర్ధన్‌నాయక్ రాష్ట్ర బాలుర జట్టుకు ఎంపికయ్యాడు. గత ఏడాది జడ్చర్లలో జరిగిన రాష్ట్రస్థాయి టోర్నీలో ప్రతిభ చాటాడు. జాతీయ స్థాయి టోర్నీకి ఫుట్‌బాల్ టోర్నీకి ఎంపికావటం పట్ల జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్పీ వెంకటేష్, బానుకిరణ్ అభినందించారు. టోర్నీలో ప్రతిభ చాటి జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా పేట జిల్లా వాసి



ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా పేట జిల్లా వాసి నంగి దేవేందర్‌రెడ్డి

నారాయణపేట, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీపై అధ్యయనం చేయడానికి రెండేళ్ల కాలపరిమితితో ఏర్పాటు చేసిన అడ్వయిజరీ కమిటీలో సభ్యుడిగా నారాయణపేట జిల్లా మరికల్ మండలం జిన్నారం గ్రామానికి చెందిన నంగి దేవేందర్‌రెడ్డికి చోటు లభించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవో నెంబరు 57ను ఈ నెల 10న విడుదల చేశారు. ప్రవాస భారతీయుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన ఎన్నారై కమిటీలో గల్ఫ్, ఇతర దేశాలపై అనుభవం ఉన్న జిన్నారం గ్రామానికి చెందిన నంగి దేవేందర్‌రెడ్డిని సభ్యుడిగా నియమించింది. దీంతో స్థానికంగా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కమిటీ చైర్మన్‌గా ఐఎఫ్ఎస్ రిటైర్డ్ అధికారి డాక్టర్ బీఎం వినోద్‌కుమార్, వైస్‌చైర్మన్‌గా గల్ఫ్ వలసల నిపుణులు మంద భీంరెడ్డితో పాటు పలువురు కమిటీలో ఉన్నారు.

దరఖాస్తు తేదీని పొడిగించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు డిమాండ్

కందనూలు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఇస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుకు తేదీ పొడిగించాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు ఆదివారం విలేకరులతో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కులం, ఆదాయం ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకుని సర్టిఫికేట్ రాక అనేక మంది యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం 14వ తేదీన గడువు ముగియనున్నది కానీ మూడు రోజులు వరుసగా సెలవులు రావడం పట్ల సర్టిఫికెట్లు అందక అనేక మంది దరఖాస్తులు చేసుకోలేదని, ప్రభుత్వం తేదీని పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది యువత దరఖాస్తు చేసుకోవడం వల్ల సర్వర్ బిజీ అని ఒక్కొక్క దరఖాస్తుకు అరగంటపైన సమయం పట్టడం వల్ల ఇంకా అనేక మంది దరఖాస్తు కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ చేసిన తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో సెలవుల వల్ల చాలా మంది అందించలేదని, ప్రభుత్వ మరింత గడువు ఇవ్వాలని కోరారు.

ఇంటర్వ్యూ..

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- గురుస్వామి, ఎస్‌ఐ, తాడూరు



తాడూరు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో ఎవరైనా సరే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ గురుస్వామి హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్లపై వాహనాలు నడపాలని 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూలో తెలిపారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై ఏం చర్యలు తీసుకుంటారు?

మండలంలోని కొన్ని గ్రామాల్లో కొంతమంది ఆకతాయిలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం ఉంది. ఇప్పటికే వారందరికీ ఖచ్చితమైన హెచ్చరికలు ఇచ్చాం. ఇకపై కూడా వారు గతంలో మాదిరిగానే ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ప్రస్తుతం మండంలో ఎక్కడా ఇసుక అక్రమ రవాణా జరగడం లేదు. ఒకవేళ ఎవరికైనా ఇసుక అవసరముంటే మైనింగ్ శాఖ అనుమతులు తీసుకునే వెసులుబాటుంది. ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలించేందుకు పాల్పడితే చర్యలు తప్పవు.

కొంతమంది యువకులు గంజాయికి బానిసలుగా మారినట్లు తెలుస్తోంది. మీకు ఏమైనా సమాచారం ఉందా?

ప్రస్తుతానికి ఇప్పటి వరకు మండలంలోని గ్రామాల్లో గంజాయి వంటి మత్తుపేమీ లేదు. కొంతమంది ఆకతాయిలు గ్రామాల్లోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుండడంతో వారందరికీ ఖచ్చితమైన హెచ్చరికలతో పాటు కొంతమందికి కౌన్సెలింగ్ ఇచ్చాం. కఠిన చర్యలు తీసుకుంటాం.

ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మండల పరిధిలోని ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీలు నిత్యం చేపడుతున్నాం. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారి వాహనాలు సీజ్ చేశాం. కేసులు నమోదు చేస్తూ వాహనాలు సీజ్ చేస్తూ ఫెనాల్టీలు వేస్తున్నాం.

న్యూస్ బాక్స్

డివైడర్‌ను ఏర్పాటు చేయాలి

తెలకపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన తెలకపల్లిలో ప్రధాన రహదారిపై రోడ్డు డివైడర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరున్నారు. గతంలో సంత రోజు ఉండే రద్దీ ఈ మధ్య కాలంలో ప్రతీరోజు రద్దీ తీవ్రంగా ఉంది. దాంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నాగర్‌కర్నూల్, అచ్చంపేట ప్రధాన రహదారి, లింగాల రహదారి రద్దీ తీవ్రంగా ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు కలుగజేసుకుని రోడ్డు డివైడర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పొడిగించాలి : సీపీఎం

తెలకపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : రాజీవ్ యువ వికాసం దరఖాస్తు తేదీ పొడిగించాలని సీపీఎం నాయకుడు గోపాస్ లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ పథకానికి చాలా మంది దరఖాస్తు చేసుకోలేదని, ఇచ్చిన గడువు దరఖాస్తులు చేసుకోవడానికి సరిపోవడం లేదని గడువు పొడిగించినట్లయితే మరి కొంత మంది యువకులకు దరఖాస్తు చేసుకునే అవకాశాలను ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

సేవలను ముందుకు తీసుకెళ్లాలి

కల్వకుర్తి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాస రాఘవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ కోరారు. ఆదివారం కల్వకుర్తిలో కల్వకుర్తి డివిజన్ క్లాస్‌మేట్ క్లబ్ కోశాధికారిగా గుబ్బ కిషన్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకోవాలని ఆసక్తి ఉన్న ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి క్లాస్‌మేట్ క్లబ్ చేయూతనందిస్తూ వారి ఉన్నత విద్య కోసం కృషి చేస్తుందన్నారు. ఈ నెల 23న ప్రపంచ పుస్తక దినోత్సవంను వివిధ పాఠశాలలో నిర్వహించాలని వాస రాఘవేందర్, కలిమిచెర్ల రమేష్‌లు సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా అధ్యక్షుడు కేబీ.ప్రసాద్, జిల్లా హెల్త్ కమిటీ చైర్మన్ శ్రీధర్, జిల్లా కార్యదర్శి శోభన్‌బాబు, రవిగౌడ్ పాల్గొన్నారు.

కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

పెంట్లవెల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీజేపీ మండల నాయకులు అశోక్‌నంద ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉపాధి హామీ కూలీలకు టెంట్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వారు కోరారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న డబ్బులు కూడా వేయాలని వారు డిమాండ్ చేశారు.

ఇళ్లు పూర్తి చేయాలి : సీపీఎం

కందనూలు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను వెంటనే పూర్తి చేసి అర్హులకు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి.అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎంఆధ్వర్యంలో డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించారు. వనపట్ల గ్రామంలో ఇల్లు లేని వాళ్లు ఉన్నారని ఎప్పుడు కూలే ఇంట్లో ఉండలేక అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లల్లో నివసిస్తున్నారని అన్నారు.

ధాన్యం కుప్పలు..
ఆపై నల్లటి కవర్లు

● రాత్రివేళ కనిపించక ప్రమాదాలు

- రోడ్లపై ధాన్యం ఆరబోతతో ప్రయాణికులకు ఇక్కట్లు
- తరచూ ప్రమాదాలు.. పట్టించుకోని అధికారులు
- రైతులకు సరిపడా కల్లాలు ఏర్పాటు చేయాలని డిమాండ్

కోడేరు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : రోడ్లపై ధాన్యం ఆరబెడుతుండడంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రివేళల్లో రోడ్లపై ధాన్యం కుప్పలుగా పోసి, దానిపై నల్లని కవర్లు కప్పడంతో వాహనదారులకు కనిపించక ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయి ప్రమాదాలకు గురై మనుషులు చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. కోడేరు నుంచి తీగలపల్లి, తీగలపల్లి నుంచి పెద్దకొత్తపల్లి రహదారిపై మొక్కజొన్న పంట నూర్పిడి చేసిన ధాన్యం రాసులుగా పోశారు. కోడేరు, జనుంపల్లి రోడ్డుపై మార్గమధ్యలో మంత్రాలమ్మ గుడి దగ్గర రాత్రి పూట బైక్‌పై వెళ్తూ కనిపించక ధాన్యం కుప్పలు ఎక్కి బైక్ కింద పడడంతో ప్రమాదానికి గురైన జనుంపల్లి శేషయ్య మృతి చెందాడు. రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమవుతున్నారు. చాలా మంది రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెడుతూ ప్రమాదాలకు కారణమవుతున్నా పర్యవేక్షించాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా ఉంటుండటంతో ప్రయాణికులు, ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్లపైన ధాన్యం ఆరబెట్టకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వాలు రైతులు పండించిన ధాన్యం ఆరబెట్టడానికి కల్లాలు ఏర్పాటు చేస్తే ఇలా సంఘటనలు జరగవని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



తీగలపల్లిలో రోడ్డుపై మక్కలు ఆరబెట్టిన దృశ్యం



రోడ్డుపై ధాన్యం కుప్పలు పోసి కవర్ కప్పిన దృశ్యం

రోడ్లపై ధాన్యం ఆరబెట్టరాదు



రోడ్లపై ధాన్యం ఆరబెట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి పూట ద్విచక్ర వాహనాలతో పాటు భారీ వాహనాలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ధాన్యం ఆరబెట్టడంతో రాత్రి పూట ఎదురుగా వచ్చే వాహనాలకు సైడ్ ఇవ్వడానికి రాక గొడవలు జరుగుతున్నాయి. ధాన్యాన్ని రోడ్డుపై ఆరబెట్టడం, రాత్రి రోడ్లపై కుప్పలు కుప్పలుగా ఉంచి వాటిపై నల్లటి కవర్లు కప్పడంతో ప్రయాణికులకు ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించబోయి ప్రమాదాలు జరగడమే కాక క్షతగాత్రులుగా, మరణించిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా చర్యలు తీసుకోవాలి. రైతులకు వారు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి కల్లాలు ఏర్పాటు చేయాలి.

- సాయిరెడ్డి, కోడేరువాసి

కనులవిందుగా వేంకటేశ్వరుడి రథోత్సవం

తాడూరు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గోవిందాయపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా కొనసాగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున శ్రీవేంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతోపాటు కనువిందుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం ఆలయం చుట్టూ బండ్ల ప్రదక్షిణలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



తాడూరు : గోవిందాయపల్లిలో రథాన్ని లాగుతున్న భక్తులు

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

బిజినేపల్లి : సిరిసంపదల భక్తాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం అర్చకుల మంత్రోచ్ఛారణ, భక్తుల శ్రీరామ నామస్మరణల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ఠా పన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది. వేలాది మంది భక్తులు హాజరై స్వామి వారికి మొక్కులు చెల్లించారు. మాజీ ఎమ్మెల్యే మర్రి సిరసంపదల భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూల కార్యక్రమాల్లో సిరిసంపదల భక్తాంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆనందగిరి గోదా సమేత లక్ష్మీవెంకటేశ్వరస్వామి, లక్ష్మీచెన్నకేశవ స్వామి, ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి, రామలింగేశ్వరస్వామి, చౌడేశ్వరిదేవి ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు పాలెం వెంకన్న ఆలయ కమిటీ చైర్మన్ జున్నా శేఖర్‌రెడ్డి దంపతులు అన్న ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి, సైదులు, ఇండ్ల శ్రీనివాస్, పులెందర్‌రెడ్డి, చిన్నారెడ్డి, హిందూ వాహిని యువజన సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తాగునీటి సమస్య పరిష్కారం

పెంట్లవెల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : మల్లేశ్వరం, వెంకల్ గ్రామాల మధ్య దశాబ్దాలుగా ఉన్న ప్రధాన సమస్య తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహయాదవ్ అన్నారు. మల్లేశ్వరం గ్రామంలో తాగునీటి సమస్య ఉందని అడిగిన వెంటనే మంత్రి జూపల్లి కృష్ణారావు ఐదు లక్షలు బోరువేయించి పైపులైన్ తీయటానికి మంజూరు చేశారని వారు పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న రెండు గ్రామాలకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహ, బాలరాజు, డిష్ రవి, శేఖర్, రాజు, రాము పాల్గొన్నారు.



మల్లేశ్వరంలో బోర్ వేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎంబీ షాలోం చర్చిలో మట్టల వేడుకలు



మట్టల ఆదివారం వేడుకల్లో చిన్నారులు, పెద్దలు

అచ్చంపేటటౌన్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : మట్టల ఆదివారం వేడుకలు పట్టణం లోని ఎంబీ షాలోం చర్చిలో ఘనంగా జరుపుకున్నారు. ఏ సుక్రీస్తు జెరూసలేమునకు ప్ర వేశించినప్పుడు ప్రజలు తాటి కొమ్మలతో స్వాగతం పలుకూతు గాడిద మీద ఊరేగింపు జరుపుకొని వేడుకలు జరుపుకున్నారని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో చిన్నారులు మహిళలు పెద్దఎత్తున పాల్గొని వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చిపాస్టర్ పరంజ్యోతి, సంఘం చైర్మన్ జేమ్స్, కరుణాకర్, భాస్కర్, అబ్షలోమ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా శిరిన్

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలిగా ఎస్.కె.శిరిన్ నియామకమయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నిర్వహించిన తైక్వాండో అసోసియేషన్ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తెప్ప శ్రీనివాసులు నుంచి శిరిన్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో తైక్వాండో అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ సభ్యురాలిగా జిల్లా కమిటీకి తెలిపారు. ఈ రోజుల్లో సమాజంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. వాటిని ఎదుర్కోవడానికి అడపిల్లలు, పెద్దవారు ప్రతీ ఒక్కరు కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ తైక్వాండో కరాటే విద్యను ప్రతీ ఒక్క అమ్మాయి నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ మాస్టర్లు, సామ నాగరాజు, పరమేష్, భానుప్రకాష్, మహేష్ పాల్గొన్నారు.



తైక్వాండో జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా నియామక పత్రం అందుకుటున్న ఎస్.కె.శిరిన్

సన్న బియ్యం పథకం భేష్

కొల్లాపూర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా రేషన్ షాపుల ద్వారా తెలంగాణలో పేద ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేసి ఆకలి తీర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆదరాభిమానాలు మెండుగా ఉన్నాయని పీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీ, ఇతర సంక్షేమ పథకాల గురించి వివరించారు.

'భూ భారతితో తీరనున్న భూ సమస్యలు'

వెల్దండ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేయనుందని బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూ భారతితో రైతుల భూ సమస్యలు తీరనున్నాయని పేర్కొన్నారు. భూ భారతితో రైతాంగానికి మంచిరోజులు రానున్నాయని పేర్కొన్నారు.

'వంటగ్యాస్ ధలను తగ్గించాలి'

వంగూరు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): పెంచిన పెట్రోల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి బాలస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వంగూరులో విలేకర్లతో మాట్లాడుతూ పెట్రోల్, వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై పెనుభారం మోపిందన్నారు శివరాములు, అంజనేయులు ఉన్నారు.

'మా భూమి రథయాత్రను విజయవంతం చేయాలి'

ఛారకొండ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో ఏప్రిల్ 14న ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ చేపడుతున్నలక్షకిలోమీటర్ల 'మాభూమి థయాత్ర'ను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కోరారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మహరాజ్, ఉపాధ్యక్షుడు మల్లేష్, మహేష్, విజయ్ ఓ ప్రకటనలో కోరారు.

అంబేడ్కర్ జీవిత చరిత్రపై ప్రచారం

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కల్వకోల్ గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16న అంబేడ్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఆదివారం కల్వకోల్‌లో నిర్వాహకులు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సంఘం వెంకటేశ్, సంఘం బిందు, సంఘం కుమార్, పూజారి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేడ్కర్ జయంతి

ఉప్పునుంతల, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం గ్రామ అధ్యక్షుడు పాత్కుల కుర్మయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబేడ్కర్ అభిమానులు ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు, గ్రామస్థులు పాల్గొనాలని కోరారు.

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

- వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ పి.అమరేందర్

కందనూలు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక శాఖ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు అగ్నిమాపక శాఖ అధికారి ఇంజమూరి కృష్ణమూర్తి తెలిపారు. వారోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను అదనపు కలెక్టర్ పి.అమరేందర్ విడుదల చేశారు. అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో మొదటి రోజు ఏప్రిల్ 14న అగ్నిమా పక స్థూల ఏర్పాటు, అమరులకు మౌనం పాటించి నివాళి, 15న బస్టాండ్, రైల్వేస్టేషన్, సినిమా హాల్స్ వంటి బహిరంగ ప్రదేశాల్లో అవగాహన, 16న గృహసముదాయాల్లో అవగాహన, 17న ఎల్‌పీజీ గోడౌన్స్ పెట్రోల్ పంపు దగ్గర అవగాహన, 18న ఆసుపత్రుల్లో ఫస్ట్ ఎయిడ్ గురించి, 19న పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.



అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ పి.అమరేందర్

మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌ది

- మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

కోడేరు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : కోడేరు మండల కేంద్రాన్ని సుందరీకరణ చేసిన ఘనత కేసీఆర్‌దేనని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘువర్ధన్‌రెడ్డి ఇంటి ఆవరణలో బీఆర్‌ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు మండల కేంద్రంలో రోడ్డుపై వరినాట్లు వేసుకొని నిరసన తెలిపిన పరిస్థితులు ఉన్నాయన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేసీఆర్ సహయంతో గ్రామాల్లో రోడ్లు వేసినట్లు తెలిపారు. ఈనెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభ నేపథ్యంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

● అనంతరం మండల పరిధిలోని బావాయిపల్లి గ్రామానికి వెళ్లి ఇటీవల తాజా మాజీ సర్పంచు కర్రెమ్మ భర్త మృతి చెందడంతో వారిని ఓదార్చారు. గ్రామంలో గత కొన్ని రోజుల కింద మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సూర్య, రాజశేఖర్‌గౌడ్, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు శివారెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, లింగారెడ్డి, శ్రీశైలం, నాయకులు పాల్గొన్నారు.



కోడేరులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

బీఆర్‌ఎస్ సభను విజయవంతం చేయాలి

ఊర్కొండ : వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో సభ వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, నరేష్, అంజి హరీష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

బహుజన మహనీయుల కళాకారుల కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 26న జిల్లా కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బహుజన మహనీయుల జాతర కోసం కళాకారుల కమిటీ ఏర్పడింది. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కళాకారుల సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోనాసి రాంచందర్ కళాకారులకు నియామక పత్రం అందజేశారు. మహనీయుల జాతర కళాకారుల కమిటీ కన్వీనర్‌గా గుడిపల్లి శ్రీకాంత్, కో కన్వీనర్లుగా నాగరాజు, పాలాది రేణుక, జంగయ్య, విజయ్, శేఖర్, అర్జున్, సుదర్శన్, కిరణ్, సోమన్న, పరశురాంతో పాటు 20 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ నెల 26న బీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన బహుజన మహనీయుల జాతరకు జిల్లాలోని కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జీ కొత్తపల్లి కుమార్, నాయకులు కళ్యాణ్, శ్రీను పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు రాంచందర్

అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బీజేపీ నాయకులు

ఊర్కొండ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో కల్వకుర్తి-జడ్చర్ల రహదారి వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని ఆదివారం బీజేపీ నాయకులు శుద్ధి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సందీప్, ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, బ్రహ్మాచారి, శివ, లక్ష్మణ్ గౌడ్, కొమ్ము శ్రీను, నీలకంఠేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



ఊర్కొండలో అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధి చేస్తున్న బీజేపీ నాయకులు

కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మర్రి

తాడూరు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇంద్రకల్ గ్రామానికి చెందిన చంద్రయ్య అనే బీఆర్‌ఎస్ కార్యకర్తను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. రెండు రోజుల క్రితం ఇంటి వద్ద ప్రమాదవశాత్తు జారీ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆయన నాగర్‌కర్నూల్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆదివారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎండీ సమద్ పాషా, రమణ తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

కొల్లాపూర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వపరంగా అందే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని, స్థలాలు లేని వారికి కూడా ప్రభుత్వమే స్థలాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ కోరారు. ఆదివారం కొల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలో చుక్కాయిపల్లి గ్రామంలో పేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని గత ప్రభు త్వాలు పునాదుల వరకు నిర్మించి గాలికి వదిలేశాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన పే దలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసి పేద లందరికీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సీపీఎం మండల నాయకులు బత్తిని రాజు సాయికుమార్, సంజీవ్, నాని, బాలు, వెంకటస్వామి పాల్గొన్నారు.



చుక్కాయిపల్లిలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాల కోసం చేసిన అసంపూర్తి పనులను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

కల్వకుర్తి టౌన్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బృంగి ఆనంద్‌కుమార్ జన్మదిన వేడుకలు కల్వకుర్తి పట్టణంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పం డ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు